ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
గురువారం 4-06-2026 పేజీలు : 16



## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

మహబూబ్‌నగర్ జూన్ 3(విజన్ ఆంధ్ర : రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జూన్ 4, 5 తేదీలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, జూన్ 5న మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించనున్న కార్యక్రమాల ఏర్పాట్లను రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి.జానకి, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ విభాగం ఓ.ఎస్.డి కమలాసన్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు ప్రజా ప్రతినిదులతో కలిసి జడ్చర్లలో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభా ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్లపై సమీక్షించారు. జడ్చర్ల ఏరియా ఆసుపత్రి సమీపంలో ఖాళీ స్థలంలో ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. సభా ప్రాంగణం పరిసరాల పరిశుభ్రత, వేదిక ఏర్పాటు, టెంట్ల ఏర్పాటు, ప్రజల కోసం తగిన సీటింగ్ సదుపాయాలు ఏర్పాటు, త్రాగునీటి సౌకర్యం, వాహనాల పార్కింగ్, ప్రత్యేక వీఐపీ గ్యాలరీలు ఏర్పాటు, భద్రతా కోసం పోలీస్ బందోబస్తు, బ్యారికెడ్ల ఏర్పాట్లు, తదితర అంశాలను పకడ్బందీగా పూర్తి చేయాలని 10 పేజీలో...

# రూ. కోటి ప్రమాద బీమా చెక్కు

## అందజేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2 పేజీలో...



## ఇందిరమ్మ ఇళ్లు సరే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పంచరా.

మంత్రి పొంగులేటి మరిచి పోయారా ?
ఎమ్మెల్యే కు పంచాలనే ఆలోచన ఉందా ?
తహసిల్దార్ సార్ మరిచి పోయారా?
కలెక్టర్ స్నేహ శబరష్ చొరవ తీసుకోవాలి.



5 పేజీలో...

## రాపిడో డ్రైవర్ అప్రమత్తతతో గంజాయి రవాణా గుట్టురట్టు

పార్సెల్‌పై అనుమానం వ్యక్తం చేసి పోలీసులకు సమాచారం
డ్రగ్ పెడలర్, కన్జ్యూమర్ అరెస్ట్.. కిలో గంజాయి స్వాధీనం
సత్తు ఆదర్శ్‌ను శాలువాతో సత్కరించిన డీసీపీ ఎన్. కోటిరెడ్డి

6 పేజీలో...

## ప్రభుత్వ భూమి లో " ఆకృతి "ఆక్రమణ!

చెరువు బఫర్ జోన్‌లో అపార్ట్‌మెంట్
అప్రోచ్ రోడ్డు నిర్మాణం
నిబంధనలు తుంగలో తొక్కిన ప్రైవేట్ బిల్డర్
ఇరిగేషన్ అధికారుల క్షేత్రస్థాయి పరిశీలనలో
నిజాలు బట్టబయలు
బి ఆక్రమణ పై పోరాడుతున్న స్థానిక మహిళా
నాయకురాలు రమణి మాల్యాల 5 పేజీలో...

## అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా జిపి కార్యాలయం




2 పేజీలో...



-- బీరు బాటిల్లు మందు సీసాలు దర్శనం....
-- పచ్చని మొక్కలు పశువుల పాలు....
-- ప్రహరీ లేక పంచాయతీ సిబ్బంది అవస్థలు...
-- అభివృద్ధికి నిధుల ఆటంకం...శక్తి మేర పని చేస్తాం
-- సర్పంచ్ హనుమంతరావు



## ఇంటి నిర్మాణానికి రూ.25 వేల ఆర్థిక సాయం అందించిన గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి జూన్ 3 (విజన్ ఆంధ్ర) కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలంలోని అంకమౌనికుంట గ్రామానికి చెందిన మొకరాల వెంకయ్య ఇంటి నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి రూ.25,000 ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో ఇల్లు నిర్మించుకోలేకపోతున్న నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.

మొకరాల వెంకయ్య కుటుంబ సభ్యులు తమ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించిన గోలి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## - నాణ్యతలేని విత్తనాలు, పురుగుమందుల విక్రయాలపై సేవాలాల్ సేన హెచ్చరిక

టేకులపల్లి జూన్ 03 (విజన్ ఆంధ్ర) : నాణ్యతలేని విత్తనాలు, నకిలీ పురుగుమందులు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్న దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ధరావత్ కృష్ణా నాయక్ డిమాండ్ చేశారు. రైతులను మోసం చేసే వ్యాపారులపై వెంటనే కేసులు నమోదు చేసి, వారి లైసెన్సులు రద్దు చేయాలని ఆయన హెచ్చరించారు.ప్రభుత్వం "రైతే రాజు" అని చెబుతున్నప్పటికీ, రైతులు ప్రతి ఏడాది పంట నష్టాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా నాణ్యతలేని విత్తనాలు, నకిలీ పురుగుమందుల వల్ల రైతులు భారీ ఆర్థిక నష్టాలను చవిచూస్తున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి మండలంలోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను క్రమం తప్పకుండా తనిఖీ చేసి నాణ్యత ప్రమాణాలు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నాణ్యతలేని విత్తనాలు లేదా పురుగుమందులు విక్రయించినట్లు తేలితే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి బాధ్యులపై కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు.దేశ ప్రజలకు అన్నం పెట్టే రైతును మోసం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య. రైతు బతికితేనే దేశం బతుకుతుంది"



అని ధరావత్ కృష్ణా నాయక్ అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే ముందు వాటి నాణ్యత, గడువు తేదీలు, ధృవపత్రాలను పరిశీలించి కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ నాయక్, భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ నాయక్, నరేష్ నాయక్, కిషన్ నాయక్, హథీరామ్ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఏఈఓ మోహన్ రెడ్డికి ఘనంగా సన్మానం



విజన్ ఆంధ్ర జూన్ 3 వీపనగండ్ల. మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో ఏ ఈ ఓ గా విధులు నిర్వహించిన మోహన్ రెడ్డి బదిలీపై గద్వాల జిల్లాకు వెళ్లడం జరిగింది గ్రామ సర్పంచ్ బత్తుల బాలరాజు యాదవ్ బదిలీపై వెళ్లిన ఏ ఈ ఓ మోహన్ రెడ్డిని, నూతనంగా గ్రామానికి ఏఈఓ గా వచ్చి బాధ్యతలు చేపట్టిన అనూష రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బత్తుల శ్రీనివాస్ ,బత్తుల సుభాష్ , జుర్రు గణపతి ,బత్తుల కృష్ణ, బత్తుల రామకృష్ణ, జగదీష్ ,మధుగం నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# రూ. కోటి ప్రమాద బీమా చెక్కును అందజేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## -విధి నిర్వహణలో మృతి చెందిన ఎన్పీడీసీఎల్ లైన్‌మెన్ ప్రమోద్ కుమార్ కుటుంబానికి లభించిన భారీ ఆర్థిక భరోసా

## - ప్రజాభవన్‌లో మృతుడి భార్య స్వప్నకు చెక్కు అందజేత

## ప్రజాభవన్‌లో మృతుడి భార్య స్వప్నకు చెక్కు అందజేత

ఎన్పీడీసీఎల్ పరిధిలో ప్రమాదవశాత్తు మృతి చెందిన లైన్‌మెన్ శ్రీ సోన్కాంబ్లే ప్రమోద్ కుమార్ సతీమణి (నామినీ) శ్రీమతి సోన్కాంబ్లే స్వప్నకు రూ. 1 కోటి విలువైన ప్రమాద బీమా చెక్కును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క బుధవారం ప్రజాభవన్‌లో అందజేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ఎన్పీడీసీఎల్‌కు గతంలో కుదిరిన అవగాహన ఒప్పందం (ఓశీక) ప్రకారం.. USSA-2/ USSA-3 పథకాల కింద శాలరీ ఖాతాలు నిర్వహిస్తున్న ఉద్యోగులకు రూ. 1 కోటి విలువైన వ్యక్తిగత ప్రమాద బీమా రక్షణ కల్పిస్తున్నారు. ఈ పథకంలో భాగంగానే ఎన్పీడీసీఎల్ బాసర పరిధిలో లైన్‌మన్‌గా పనిచేస్తున్న శ్రీ సోన్కాంబ్లే ప్రమోద్ కుమార్, 23 సెప్టెంబర్ 2024న బాసర శాఖలో తన »USSA-2' శాలరీ ప్యాకేజీ ఖాతాను ప్రారంభించారు. అయితే, దురదృష్టవశాత్తు ఆయన 24 మార్చి 2025న విధి నిర్వహణలో ఉండగా జరిగిన ప్రమాదంలో మరణించారు. ఆయన అకాల మరణం తర్వాత, మృతుని నామినీ అయిన శ్రీమతి సోన్కాంబ్లే స్వప్న క్లెయిమ్ దరఖాస్తును బాసర శాఖలో సమర్పించారు. ఈ క్రమంలో రూ. 1 కోటి బీమా మొత్తం మే 30, 2026 నాడే శ్రీమతి స్వప్న సేవింగ్స్ ఖాతాలో జమ అయింది. ఈ క్లెయిమ్ వేగంగా పరిష్కారం కావడం అనేది ఉద్యోగుల సంక్షేమంపై ప్రభుత్వానికి, బ్యాంకింగ్ రంగానికి ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తోంది. అలాగే ఖూరూా శాలరీ ప్యాకేజ్ పథకాల కింద అందిస్తున్న బీమా ప్రయోజనాల ప్రాముఖ్యతను ఇది తెలియజేస్తోంది.

?ప్రజాభవన్‌లో జరిగిన ఈ అధికారిక చెక్కు పంపిణీ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, ఫైనాన్స్ డైరెక్టర్ తిరుపతిరెడ్డి, యూనియన్ బ్యాంక్ సీఈవో అశిష్ పాండే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమరేష్ ప్రసాద్, చీఫ్ జనరల్ మేనేజర్ రవీంద్రబాబు, నిజామాబాద్ రీజినల్ హెడ్ అరుణ సవిత,హౌచీఫ్ మేనేజర్ వై.వి రాఘవ, బ్రాంచ్ మేనేజర్ విజయ్ కుమార్,హౌ తదితర ఉన్నతాధికారులు పాల్గొని బాధిత కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు.

# అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా జిపి కార్యాలయం

## -- బీరు బాటిల్లు మందు సీసాలు దర్శనం....
## -- పచ్చని మొక్కలు పశువుల పాలు....
## -- ప్రహరీ లేక పంచాయతీ సిబ్బంది అవస్థలు...
## -- అభివృద్ధికి నిధుల ఆటంకం...శక్తి మేర పని చేస్తాం
## -- సర్పంచ్ హనుమంతరావు

కారేపల్లి,జూన్ 3 (విజన్ ఆంధ్ర) : ప్రహరీ లేక పంచాయతీ కార్యాలయాలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా నిలుస్తున్నాయి.రాత్రి అయితే చాలు బీరు బాటిల్లు,మందు సీసాలతో గ్రామపంచాయతీలు ఆరు బయట ప్రాంగణంలో దర్శనమిస్తున్నాయి. పచ్చని మొక్కలను సైతం పశువులు మేస్తూ... ఓవైపు అభివృద్ధికి నిధులు ఆటంకం కాగా!మరోవైపు పంచాయతీకి ప్రహరీలు లేక మద్యం ప్రియులకు ఆవాసాలుగా మారుతున్న పరిస్థితి.వివరాల్లోకి వెళితే సింగరేణి మండల పరిధిలోని భజ్యా తండ గ్రామపంచాయతీ దీనికి నిదర్శంగా నిలుస్తుంది.జూన్ 2వ తారీఖు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో బీరు బాటిల్లు,మందు సీసాలు ప్రత్యక్షమవడమే కాక,వాటిని పగలగొట్టడం విస్మయం కలిగిస్తుంది.ఈ విషయమై సర్పంచ్ హనుమంతరావుని వివరణ కోరగా... గ్రామపంచాయతీ కార్యాలయానికి ప్రహరీ లేకపోవడం తాము ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.రాత్రి వేళలో పంచాయతీ ప్రాంగణంలో మద్యం తాగడం,మందు బాటిల్లను పగలగొట్టడం గ్రామపంచాయతీ సిబ్బందికి అవస్థలను తీసుకొస్తుందని అన్నారు.నాటిన మొక్కలను సైతం పశువులు మేయడం,మరలా మొక్కలు నాటడం వంటి పనులు పునరావృతం



అవుతున్నాయనీ అన్నారు.దీనిపై పంచాయితీ ప్రహరీ గోడ నిర్మాణానికి పంచాయతీరాజ్ ఏఈ రాజశేఖర్ కి ఖర్చుల అంచనా విలువలను సైతం పంపించామనీ,అయినా దీనిపై ఎటువంటి సమాచారం లేదని,పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి సైతం తీసుకెళ్లామని అన్నారు.గడచిన కాలంలో తాను సర్పంచ్ పదవి చేపట్టినప్పటి నుండి గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని అన్నారు.అందులో భాగంగా ఎంపీ నిధులతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి స్మశాన వాటిక వరకు రూ.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టామని, మన్య ఇంటి నుండి భూక్య శంకర్ ఇంటి వరకు 5 లక్షల రూ.తో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టామని అన్నారు.భజ్యాతండ గ్రామపంచాయతీలోని శివారు పరిసరాల్లో బోర్వెల్,ఫ్లసింగ్,మంచినీటి సౌకర్యం,మోటార్ రిపేర్ వంటి కార్యక్రమాలు చేపడుతూ గ్రామాలలో మంచినీటి ఎద్దడిని లేకుండా చూస్తున్నామన్నారు.గ్రామాన్ని అభివృద్ధి పరుచుటలో నిధులు ఆటంకంగా ఉన్నప్పటికీ తన శక్తి మేర ప్రయత్నిస్తున్నామని అన్నారు. గ్రామస్తుల సహకారం పెద్దల సూచనలతో పంచాయతీ అభివృద్ధికి బాటలు వేస్తున్నామని, గ్రామపంచయతీ బిల్డింగ్ ప్రాంగణంకి ఎటువంటి ప్రహరీ లేకుండా బహిరంగంగా ఉండడం అసాంఘిక కార్యక్రమాలకు చోటు కల్పిస్తున్నట్లు అయిందని,ఎమ్మెల్యే (శాసనసభ్యులు) మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రహరీకి నిధులు మంజూరు చేసి,గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన తెలిపారు.

## మహబూబ్‌నగర్ టూ టౌన్ సీఐ ఐజాజుద్దీన్‌కు ఉత్తమ పోలీస్ సేవా పతకం



మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 03 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించిన అధికారులకు మరియు సిబ్బందికి ఉత్తమ సేవా పతకాలను ప్రకటించింది. ఈ క్రమంలో మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ ఐజాజుద్దీన్ ఉత్తమ పోలీస్ సేవా పతకానికి ఎంపిక కావడం పట్ల జిల్లా వ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది. పోలీసు శాఖలో క్రమశిక్షణ, నిబద్ధత, ప్రజలకు అందుబాటులో ఉండే విధానంతో సేవలు అందిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు ఆయనకు ఈ గౌరవం దక్కినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా ప్రజల సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతూ, నేర నియంత్రణలో కీలక పాత్ర పోషించిన సీఐ ఐజాజుద్దీన్ సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఈ ప్రతిష్టాత్మక పురస్కారానికి ఎంపిక చేసింది. ఈ సందర్భంగా సీఐ ఐజాజుద్దీన్ మాట్లాడుతూ, తనపై ప్రభుత్వం ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని చెప్పారు. పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచే విధంగా సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని పేర్కొన్నారు. సీఐ ఐజాజుద్దీన్‌కు ఉత్తమ సేవా పతకం రావడం పట్ల సహచర పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు.

## బడి ఈడు పిల్లలని ప్రభుత్వ బడిలో చేర్పించండి

### జటప్రోలు గ్రామ సభలో మాట్లాడుతున్న, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాసులు



కొల్లాపూర్ జూన్ 3 : (విజన్ ఆంధ్ర) : బడిబాట కార్యక్రమం లో భాగంగా బుధవారం పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న జటప్రోలు గ్రామంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి వార్డు నెంబర్ల సమక్షంలో గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు గ్రామసభ ను ఏర్పాటు చేశారు. ఈ గ్రామ సభకు సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామస్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ, మీ పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలలో చదివించి వేల రూపాయలను వృధా చేసుకోవద్దని బడి ఈడు పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పించండి అని ఆయన గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఇటీవల జరిగిన కలెక్టర్ మీటింగ్లో జిల్లా కలెక్టర్ విద్యార్థుల గురించి స్పెషల్ గా తమకు చెప్పాడని, ముఖ్యంగా 5వ తరగతి పిల్లలు బడి బయట తిరుగుతుంటున్నారని అలాంటి వాళ్ళను గుర్తించి ప్రభుత్వ బడికి వచ్చే విధంగా గ్రామస్తులు తమకు సహకారం అందించాలని ఆయన కోరారు. అలాగే ప్రభుత్వ బడిలో విద్యార్థులు చదవడం వల్ల ప్రభుత్వం నుంచి వస్తున్న అన్ని వసతులు విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటారని, ప్రవేట్ పాఠశాలలోనే చదివితే నాణ్యమైన విద్య లభిస్తుందని అనుకోవడం తప్పని, ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు చదువుతే చదువు రాదు అనే ఆరోపణ నిజం కాదని, ప్రభుత్వ పాఠశాలలో చదివి ఐఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులు ఎందరో ఉన్నారని, ఇక సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో చదివే విద్యార్థులు అత్యధికంగా ఐఐటీ సీట్లు సాధించారని ఆయన గ్రామసభ ద్వారా గుర్తు చేశారు. ప్రతి విద్యార్థికి తల్లిదండ్రులు ఆధార్ను కార్డుని తప్పనిసరి తీపియండి అని, పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రులపై ఆధారపడి ఉంటుందని తల్లిదండ్రులు తీసుకునే మంచి నిర్ణయాల వల్ల పిల్లలు ఉన్నత శిఖరాలకు చేరుతారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించడానికి తమ వంతు సహకారం పాఠశాల ఉపాధ్యాయులకు అందిస్తామని ఉపాధ్యాయులతో పాటు మేము గ్రామంలో తిరుగుతూ ఇంటి దగ్గర ఉంటున్న విద్యార్థిని విద్యార్థులను బడికి పంపించే విధంగా చర్యలు చేపడతామని వాళ్ళ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వార్డు మెంబర్లు అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు, ఇతర పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో రోజురోజుకూ పెరుగుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు..?

**- పర్యావరణానికి ముప్పు..**

**- ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం.. చర్యలు ఎక్కడ..?**

**- నిషేధం ఉన్నా ప్లాస్టిక్ కవర్లు మార్కెట్‌లోకి ఎలా వస్తున్నాయి..?**

**- తనిఖీలు క్రమం తప్పకుండా ఎందుకు నిర్వహించడం లేదు..?**

*టేకులపల్లి మండలంలో ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న జరిమానాలు ఎందుకు విధించడం లేదు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు ఎందుకు తగ్గాయి..?*

టేకులపల్లి, జూన్ 03 (విజన్ ఆంధ్ర) : ప్లాస్టిక్ వ్యర్థాల సమస్య రోజురోజుకూ తీవ్ర రూపం దాలుస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాలు, పట్టణాల్లో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లు, నీటి బాటిళ్లు, గ్లాసులు, ప్యాకింగ్ సామగ్రి పేరుకుపోతూ పర్యావరణానికి పెను ముప్పుగా మారుతున్నాయి. ప్రభుత్వం సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం విధించినప్పటికీ క్షేత్రస్థాయిలో అమలు మాత్రం అంతంత మాత్రంగానే ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ పూర్తిగా గాడి తప్పిందనే ఆరోపణలు ఉన్నాయి. రోడ్ల పక్కన, కాలువల్లో, చెరువుల సమీపంలో, ఖాళీ స్థలాల్లో ప్లాస్టిక్ చెత్త గుట్టలు దర్శనమిస్తున్నాయి. చెత్త సేకరణ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి నిర్వహించడంలో అధికారుల వైఫల్యం కారణంగా పరిస్థితి మరింత దిగజారుతోందని స్థానికులు చెబుతున్నారు.

వర్షాకాలం ప్రారంభమవుతున్న తరుణంలో ప్లాస్టిక్ వ్యర్థాలు కాలువల్లో పేరుకుపోయి నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారుతున్నాయి. దీంతో వర్షపు నీరు నిల్వ ఉండి దోమల పెరుగుదలకు కారణమవుతోంది. డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం కూడా పెరుగుతోందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మరోవైపు రోడ్లపై, చెత్త కుప్పల వద్ద ఆహారం కోసం తిరిగే పశువులు ప్లాస్టిక్ వ్యర్థాలను తిని అనారోగ్యానికి గురవుతున్న సంఘటనలు కూడా పెరుగుతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలను చాలామంది కాల్చివేయడం వల్ల విషపూరిత వాయువులు వెలువడి వాయు కాలుష్యం ఏర్పడుతోంది.



ఇవి శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు దారితీసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా భూమిలో కలిసిపోని ప్లాస్టిక్ పదార్థాలు నేల సారాన్ని తగ్గించి వ్యవసాయంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ప్రభుత్వం పలు సందర్భాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, ప్రత్యామ్నాయ వస్తువులను ఉపయోగించాలని ప్రచారం చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు, జరిమానాల అమలు ఆశించిన స్థాయిలో జరగడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించడంలో గ్రామ పంచాయతీ, కాలుష్య నియంత్రణ శాఖల మధ్య సమన్వయం లోపించిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పర్యావరణవేత్తలు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచిస్తున్నారు. ప్రతి గ్రామంలో, వార్డులో చెత్త వేరు చేసే కేంద్రాలు ఏర్పాటు చేయడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవడం, ప్రజల్లో అవగాహన పెంచడం, నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించడం వంటి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్లాస్టిక్ వ్యర్థాల నివారణకు సమగ్ర చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో పర్యావరణం, ప్రజారోగ్యం మరింత ప్రమాదంలో పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "ప్లాస్టిక్ సమస్యను చిన్నచూపు చూడకుండా వెంటనే చర్యలు తీసుకోవాలి. లేదంటే రానున్న రోజుల్లో దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది" అని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

### చర్యలు ఎక్కడ..?

ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయాల్సిన టేకులపల్లి మండల గ్రామపంచాయతీకారులు కాలుష్య నియంత్రణ శాఖ, రెవెన్యూ మరియు ఇతర సంబంధిత శాఖల మధ్య సమన్వయం లోపిస్తున్నట్లు కనిపిస్తోంది. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే పరిస్థితి మారుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

### ప్రజల డిమాండ్..?

ప్లాస్టిక్ తయారీ, నిల్వ, విక్రయం, వినియోగంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై భారీ జరిమానాలు విధించాలని, ప్రత్యామ్నాయంగా వస్త్ర సంచులు, కాగితపు సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే భవిష్యత్తులో పర్యావరణం, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

### ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి : నరేష్.

ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరూ తగ్గించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని టేకులపల్లి మండలానికి చెందిన బానోత్ నరేష్ కోరారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణ హిత వస్తువులను వినియోగించి భవిష్యత్ తరాలకు కోసం పరిశుభ్రమైన పరిసరాలను స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలి ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. అదేవిధంగా ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలవడానికి వందల సంవత్సరాలు పడుతుంది. వీటిని ఎక్కడ పడితే అక్కడ పారేయడం వల్ల కాలువలు మూసుకుపోవడం, వర్షాకాలంలో నీటి నిల్వలు ఏర్పడటం, దోమల వ్యాప్తి పెరగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. మూగజీవాలకు మృత్యుశాసనం చెత్త కుప్పల్లో ఆహారం కోసం వెతుకుతున్న పశువులు ప్లాస్టిక్ కవర్లను తినడం వల్ల తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నాయి. అనేక సందర్భాల్లో పశువుల కడుపులో కిలోల కొద్దీ ప్లాస్టిక్ పేరుకుపోయి మరణించిన ఘటనలు దేశవ్యాప్తంగా వెలుగులోకి వచ్చాయి అని తెలియజేశారు.



# సేహ సొసైటీ ఫర్ రూరల్ అరీ కనక్షన్ మానసిక దివాగ పాఠశాలలో ఘనగా తెలగాన రాష ఆవిరావ దినోతవ వేడుకలు

నిజామాబాద్, జూన్03: ( విజన్ ఆధ ) నిజామాబాద్ నగరలోని మారుతి నగర్ లో గల సేహ సొసైటీ ఫర్ రూరల్ అరీ కనక్షన్ మానసిక దివాగ పాఠశాలలో తెలగాణ ఆవిరావ దినోతవ వేడుకలను సేహ సొసైటీ పాఠశాల పినిపాల్ జోతి, కారదరి ఎస్. సిదయ ఆధరలో ఘనగా నిరహిచారు. ఈ కారకమానికి ముఖ అతిథులుగా పోల విటల్ రావు, నిజామాబాద్ నగర పముఖులు మరియు సేహ సొసైటీ సభులు, పిలల తలిదడులు తదితరులు హజరయారు . ముదుగా తెలగాణ ఆవిరావ దినోతవాని పురసరిచుకొని జెడాను ఆవిషరిచారు. అనతర ఏరాటు చేసిన సమావేశలో ముఖ అతిథులు మాటాడుతూ, పతేక తెలగాణ రాష ఏరాటు కోస కొని సవతరాల పాటు పోరాటాలు చేయడ జరిగిదనారు. పతేక తెలగాణ రాష ఏరడకపోవడ వల నీళు, నిధులు, నియామకాలు పభుత అవకాశాలు రాక,రాష వెనుకబడి పోతుదని ఎదరో మహనీయులు మిలియన్ మార్, ధరాలు, రాసారోకోలు చేశారని తెలిపారు. చివరికి పాణాలు సైత అరిచి అమరులయారని తెలిపారు. పాణ తాగ చేసిన వారు అమరులై చివరికి పతేక తెలగాణ రాష ఏరడడ జరిగిదనారు. వారి పాణ తాగ వల ఏరడ తెలగాణ రాష వల పసుత మన గత 12 సవతరాలుగా అమరుల తాగ ఫలాలను అనుభవిచడ జరుగుతుదని చెపారు.. పతి ఒకరూ బాధతగా పోరాడి సాధిచుకున అమరులు, తెలగాణ పోరాట యోధుల దారా సాధిచుకున ఫలితాలను సదినియోగ చేసుకోవాలని సూచిచారు. అలాగే తెలగాణ రాష ఏరడినపటి నుడి పతి సవతర తెలగాణ ఆవిరావ ఏ విధగా ఏరడిదని అనే పతి విషయ మానసిక దివాగ, అద విదారులకు పతి ఒకరికి తెలియజేసే దిశగా తెలగాణ ఆవిరావ దినోతవ వేడుకలు సేహ సొసైటీ పాఠశాల పినిపాల్ జోతి కారదరి సిదయ ఘనగా నిరహిచడ ఎతో గొప విషయ అనారు. 1992లో సాపిచిన సేహ సొసైటీ మానసిక దివాగుల పాఠశాల నేటి వరకు ఎని సమసలు ఎదురొచినా తటుకొని మానసిక దివాగ విదారులో మానసిక ధైర, విద , ఉనతి కోస అనుక్షణ కషి చేయడ గరిచదగ విషయ అనారు. ఇతటి బహతార కారకమలో భాగసాములు కావడ ఎతో సతోషగా ఉదని ముఖ అతిథులు కొనియాడారు. పినిపాల్ జోతి మాటాడుతూ తెలగాణ రాష ఏరడడ వల మనది అనే ఒక భావన ఏరడిదని తెలిపారు. ఈ సవతర కొత ఆశయతో ముదడుగు వేయడ జరుగుతుదని చెపారు. విజన్ కి బెయిన్ కి సబధ ఉదనారు పతి ఒకరికి విద ముఖమైదనారు, విద వారి హకు అని తెలిపారు. సెలెబెల్ విజన్ ఇపైరెట్ అటే కళు బాగానే పనిచేసాయి కానీ బెయిన్ సరిగా పనిచేయకపోవడ వల వారి ఎదురుగా ఉన వసువులను చూడలేక పోతారు. ఎపుడైనా అపుడే పుటిన నవజాత శిశువులో ఏ చిన సమసలైనా గురిచి దానికి అనుగుణగా వైదతో పాటు వారి నడవడికకు అనుకూలగా పోతహిసే ఉనత శిఖరాలు అధిరోహిచవచనారు. అలాగే సేహ సొసైటీ ఎలపుడూ మానసిక దివాగ, అద విదారుల ఉనతి కోస కషి చేయడ జరుగుతుదని తెలిపారు ఎవరైనా పిలలు మానసిక ఇతర సమసలతో ఉనటయితే తమ పాఠశాల , వారికి అడగా నిలుసుదని తెలిపారు. అనతర ఈ కారకమానికి విచేసిన అతిథులు మాటాడుతూ సేహ సొసైటీ మానసిక దివాగ పాఠశాల గురిచి పతేకగా చెపాలిన అవసర లేదనారు, సేహ సొసైటీ ఏరాటు చేసినపటి నుడి ఇపటివరకు ఎతోమది మానసిక దివగా విదారుల ఉనతికి వారి సక్షేమ కోస కషి చేయడ జరిగిదనారు తమ వతు బాధతగా సేహ సొసైటీ మానసిక దివాగ విదారుల కోస సహాయ సహకారాలు అదజేసామనారు.. ఇదిలా ఉడగా తెలగాణ ఆవిరావ దినోతవ వేడుకలను పురసరిచుకొని టిఎమ్ఆర్ ఫౌడేషన్ ఆధరలో దేశానికి వెనుముక రైతు సైనికుడు అని టిఎమ్ఆర్ ఫౌడేషన్ వవసాపకులు తాటి వీరేశ గుప తెలిపారు ఇదరు సైనికులైన, ధనికుల రాజు మరియు కస పోతన , ఇదరు రైతులైన మలవరపు మరియదాసు మరియు మలవర పభాకర్ లను శాలువలు జాపికతో ఘనగా సనానిచారు.. అనతర తెలగాణ ఆవిరావ దినోతవ వేడుకలో పాలొన ముఖ అతిథులకు శాలువలు జాపికలతో ఘనగా సనానిచారు.. ఈ కారకమలో పోల విటల్ రావు, మాయవర్ రాజేశర్, బాబా గౌడ్ , తాటి సుధాకర్ , తాటి వీరేశ, నిశాత్, శివ, జీవన్ రావు తదితరులను ఘనగా సనానిచారు.




## ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక, వార్డు - సభలు

కొత్తకోట జూన్ 03 (విజన్ ఆంధ్ర): ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో వార్డు సభలు ఉదయం 9.30 గంటలకు నిర్వహించబడనున్నవి.



వార్డు సభల నిర్వహణ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

04-06-2026 తేదీన 1, 2, 3 మరియు 15వ వార్డుల వార్డు సభ ఉర్దూ మీడియం పాఠశాల, కొత్తకోట నందు నిర్వహించబడును.

06-06-2026 తేదీన 4, 5, 6 మరియు 7వ వార్డుల వార్డు సభ దండుగడ్డ ప్రాథమిక పాఠశాల, కొత్తకోట నందు నిర్వహించబడును.

08-06-2026 తేదీన 8, 9, 10 మరియు 11వ వార్డుల వార్డు సభ బీసీ హాస్టల్, కొత్తకోట నందు నిర్వహించబడును.

10-06-2026 తేదీన 12, 13 మరియు 14వ వార్డుల వార్డు సభ వికలాంగుల భవన్, మదనాపురం రోడ్, కొత్తకోట నందు నిర్వహించబడును.

ఈ వార్డు సభలలో ప్రధానంగా క్రింది అంశాలపై చర్చించబడును:

- వర్షాకాల సన్నద్ధతకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన.
- మురుగు కాలువల పూడికతీత మరియు శుభ్రత పనులు.
- నీటి నిల్వలు, నీరు నిలిచిపోయే ప్రాంతాల నివారణ చర్యలు.
- పారిశుధ్య నిర్వహణ.
- రోడ్ల మరమ్మతులు మరియు నిర్వహణ.
- వీధి దీపాల నిర్వహణ.
- వనమహోత్సవం కార్యక్రమం కింద మొక్కల నాటకం మరియు సంరక్షణ.
- వార్డుల అభివృద్ధికి సంబంధించిన ఇతర స్థానిక సమస్యలు.

కావున వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు తమ తమ వార్డుల నుండి అధిక సంఖ్యలో ప్రజలను వార్డు సభలకు తీసుకువచ్చి ప్రజాపాలన

# చర్లలో నిలిచిన మురుగునీరు

## రంగంలోకి దిగిన సర్పంచ్ పూజారి సామ్రాజ్యం

## చెత్త తొలగింపు పనులు ముమ్మరం





చర్ల, జూన్ 3 (విజన్ ఆంధ్ర): చర్ల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం కురిసిన భారీ వర్షానికి రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారం కారణంగా మురుగునీటి పారుదలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది, డ్రైనేజీలు పూడుకుపోయి నీరు రోడ్లపైకి చేరడంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు,ఈ సమస్యపై తక్షణమే స్పందించిన చర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం బుధవారం ఉదయమే స్వయంగా క్షేత్రస్థాయిలో పనులు మొదలుపెట్టారు , పంచాయతీ సిబ్బందితో కలిసి ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు.

దగ్గరుండి పనులు చేయించిన సర్పంచ్

రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు, మట్టి పేరుకుపోవడం వల్లే మురుగునీరు నిలిచిపోయిందని గుర్తించిన సర్పంచ్, జీపీ కార్మికులను అప్రమత్తం చేశారు. జేసీబీ, ఇతర సిబ్బంది సహాయంతో డ్రైనేజీల్లోని చెత్తను పూర్తిగా తొలగించేలా ఆమె స్వయంగా దగ్గరుండి మరి పనులను పర్యవేక్షించారు మురుగునీరు సజావుగా సాగిపోయేలా తగిన చర్యలు తీసుకున్నారు. సర్పంచ్ పూజారి సామ్రాజ్యం మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల ఎక్కడికక్కడ మురుగునీరు నిలిచిపోకుండా పంచాయతీ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటారని, ప్రజల ఆరోగ్య భద్రతే మాకు ముఖ్యం అని, వర్షాకాలంలో దోమలు, అంటువ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే డ్రైనేజీల నిర్వహణ సజావుగా సాగాలని, ప్రజలు కూడా రోడ్లపై, మురుగు కాల్వల్లో చెత్త , ప్లాస్టిక్ కవర్స్ వేయకుండా పంచాయతీకి సహకరించాలని అన్నారు, సమస్య తెలియగానే తక్షణమే స్పందించి, స్వయంగా ఉండి పనులు చేయించిన సర్పంచ్ పూజారి సామ్రాజ్యంపై, పంచాయతీ సిబ్బందిపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, వర్షాకాలం దృష్ట్యా ఇలాంటి పనులను నిరంతరం కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



-పాతికేళ్ల తర్వాత గురువులతో కలయిక..

జిన్నారం జడ్పీ ఉన్నత పాఠశాల 2000-2001 బ్యాచ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు.

జిన్నారం/జూన్03 (విజన్ ఆంధ్ర న్యూస్) దాదాపు పాతికేళ్ల తర్వాత తమ బాల్య స్నేహితులు, చదువు చెప్పిన గురువులను ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థుల ఆనందానికి అవధులు లేకపోయాయి. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, గురువుల ఆశీస్సులు పొందుతూ జిన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-2001 విద్యా సంవత్సరం విద్యార్థులు నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. మాధారం శివారులోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమం ఆప్యాయత, అనుబంధాలకు ప్రతీకగా నిలిచింది. దాదాపు 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న సహాధ్యాయులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. పాఠశాల రోజుల్లో జరిగిన సరదా సంఘటనలు, తరగతి గదుల అనుభవాలు, క్రీడా పోటీలు, వార్షికోత్సవాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సందడిగా గడిపారు. కొందరు తమ వద్ద భద్రపరచుకున్న పాత ఫొటోలను చూపించుకుంటూ ఆ రోజుల మధుర క్షణాలను మరోసారి ఆస్వాదించారు. ఈ సందర్భంగా తమ జీవితాలకు బాటలు వేసిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. గణితశాస్త్ర ఉపాధ్యాయులు అనంతరెడ్డి, ఆంగ్ల ఉపాధ్యాయులు యాదగిరి, కృష్ణారెడ్డి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బిక్షపతి, తెలుగు ఉపాధ్యాయులు శర్మలను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. గురువుల పట్ల తమకున్న గౌరవం, ప్రేమను చాటుకుంటూ వారి ఆశీస్సులు పొందారు. పూర్వ విద్యార్థులలో పలువురు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవడం గురువులకు ఆనందాన్ని కలిగించింది., ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న తమ శిష్యులను చూసి ఉపాధ్యాయులు గర్వం వ్యక్తం చేశారు. "విద్యార్థుల విజయమే గురువులకు నిజమైన గౌరవం" అని పేర్కొంటూ, జీవితంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. విద్యార్థి దశలో గురువులు అందించిన మార్గదర్శకత్వం తమ జీవితాన్ని తీర్చిదిద్దిందని పలువురు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. క్రమశిక్షణ, విలువలు, సమాజపట్ల బాధ్యత వంటి అంశాలను గురువుల నుంచే నేర్చుకున్నామని గుర్తు చేసుకున్నారు. తమపై గురువుల ప్రేమాభిమానాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ, భవిష్యత్తులో కూడా ఇటువంటి సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించారు. సుమారు 80 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్న ఈ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఆత్మీయతకు, గురు-శిష్య, బంధానికి ప్రతీకగా నిలిచాయి. పాతికేళ్ల తర్వాత కలుసుకున్న ఈ కలయిక అందరి హృదయాలను హత్తుకుని, మరపురాని అనుభూతులను మిగిల్చిందని గురువుల ఆశీస్సులు, స్నేహితుల అనుబంధాలు జీవితాంతం తమతోనే ఉంటాయని పూర్వ విద్యార్థులు భావోద్వేగంగా పేర్కొన్నారు.

---

# ప్రభుత్వ భూమి లో " ఆకృతి "ఆక్రమణ!





చెరువు బఫర్ జోన్‌లో అపార్ట్‌మెంట్ అప్రోచ్ రోడ్డు నిర్మాణం

నిబంధనలు తుంగలో తొక్కిన ప్రైవేట్ బిల్డర్

ఇరిగేషన్ అధికారుల క్షేత్రస్థాయి పరిశీలనలో నిజాలు బట్టబయలు

ఐ ఆక్రమణ పై పోరాడుతున్న స్థానిక మహిళా నాయకురాలు రమణి మాల్యాల

బాచుపల్లి, జూన్ 3 (విజన్ ఆంధ్ర): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైంది. నిబంధనలకు విరుద్ధంగా చెరువు బఫర్ జోన్‌ను ధ్వంసం చేస్తూ ఓ ప్రైవేట్ బిల్డర్ అక్రమ రహదారిని నిర్మించిన ఉదంతం నీటిపారుదల శాఖ అధికారుల తనిఖీల్లో వెలుగుచూసింది. ఈ మేరకు నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జయపాల్ కుమార్ సమగ్ర నివేదికను సిద్ధం చేసి ఈ అక్రమ రహదారి నిర్మాణం, బాలెన్స్ పనులపై తదుపరి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ హైదరాబాద్ ఇరిగేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు అధికారిక లేఖ ద్వారా నివేదికను సమర్పించారు.

నిజాలు దాచి అనుమతులు!

బాచుపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 453/1, 453/2 లలో 'వీ/ం అకృతి కన్‌స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థ భారీ అపార్ట్‌మెంట్ ప్రాజెక్ట్‌ను చేపట్టింది. అయితే, ఈ నిర్మాణ స్థలానికి వెళ్లడానికి బిల్డర్‌కు ఎలాంటి చట్టబద్ధమైన రహదారి లేదు. దీంతో పక్కనే ఉన్న సర్వే నంబర్ 454 లోని ప్రభుత్వ భూమిపై బిల్డర్ కన్ను పడింది. మునిసిపల్ అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి, ఈ ప్రభుత్వ భూమినే తమ అప్రోచ్ రోడ్డుగా చూపిస్తూ అపార్ట్‌మెంట్ నిర్మాణ అనుమతులు పొందినట్లు స్థానిక మహిళ నాయకురాలు ఎం రమణి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అంతటితో ఆగకుండా, ఈ విలువైన ప్రభుత్వ భూమిని తక్కువ ధరకు కేటాయించుకునేందుకు (అలియనేషన్) తెరవెనుక ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

బఫర్ జోన్ మాయం.. కట్టపైనే సీసీ రోడ్డు!

ఈ ఫిర్యాదుపై నీటిపారుదల శాఖ (×ఽజూణ) సబ్-డివిజన్ అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపారు. ఈ తనిఖీల్లో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెల్లడయ్యాయి. స్థానికంగా ఉన్న బైరోని చెరువు (ఝుఎవ ×ఱ: 2821) దాదాపు 44 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉంది అని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెరువు సరిహద్దు నుండి 30 మీటర్ల బఫర్ జోన్, అలాగే కట్ట కింద భాగం నుండి 10 మీటర్ల బఫర్ జోన్ వదిలి పెట్టాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కానీ, సదరు బిల్డర్ ఈ నిబంధనలన్నింటినీ గాలికి వదిలేశారు. చెరువు బఫర్ జోన్‌లో భారీగా మట్టిని నింపి, చెరువు కట్టను ఏకంగా 20 మీటర్ల మేర వెడల్పు చేసి దానిపై సీసీ రోడ్డు నిర్మించేశారు. గూగుల్ టైమ్‌లైన్ మరియు శాటిలైట్ చిత్రాలను పరిశీలించగా, ఈ అక్రమ నిర్మాణాలన్నీ 2023 సంవత్సరంలోనే జరిగినట్లు అధికారులు గుర్తించారు. చెరువు కట్టకు ఆనుకుని ఒక దేవాలయాన్ని కూడా నిర్మించినట్లు తనిఖీల్లో తేలింది అని స్పష్టం చేశారు.

ఉన్నతాధికారులకు నివేదికలి

ప్రభుత్వ భూమి ఆక్రమణ, చెరువు పరిరక్షణ నిబంధనల ఉల్లంఘనలపై నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ. జయపాల్ కుమార్ సమగ్ర నివేదికను సిద్ధం చేశారు. ఈ అక్రమ రహదారి నిర్మాణం, బాలెన్స్ పనులపై తదుపరి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ హైదరాబాద్ ఇరిగేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు అధికారిక లేఖ (ాతీ.చీశీ.ఇజుజు/×ాణచీూ.3/వీజుఇజనూూ//2026/95) ద్వారా నివేదికను సమర్పించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడటానికి, ఆక్రమణలను తక్షణమే తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఆక్రమణ తొలగించే వరకు పోరాటం: రమణి మాల్యాల, మహిళ నాయకురాలు తప్పుడు పత్రాలతో అధికారులను తప్పుదోవ పట్టించి అనుమతులు తెచ్చుకోవడం కాకుండా విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేశారూ. ఇప్పటికే అనేకమార్లు ఈ అంశంపై ఫిర్యాదు చేసాము. ఇరిగేషన్ అధికారులు స్పందించి చర్యల కోసం సిఫార్సు చేశారు. స్థానిక రెవెన్యూ అధికారులు కూడా ఈ విషయంపై స్పందించాలి. అధికారులు స్పందించనీ పక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించిన ప్రభుత్వంలో ఆక్రమణ తొలగేవరకు పోరాడుతాం.

# జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ను కలిసిన

## – జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి





గద్వాల జూన 03( విజన ఆంధ్ర ) జిల్లా కలెక్టర రిజ్వాన భాషా షేక్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని వేరువేరుగా బుధవారం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి. వెంకటనారాయణ మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను వారికి అందజేశారు. బదిలీపై జిల్లాకు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జి. వెంకటనారాయణ జిల్లా కలెక్టర్ ని ఐ డి ఓ సి నందు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి. వెంకటనారాయణ.బదిలీపై జిల్లాకు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి పూల మొక్క బహూకరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జి. వెంకటనారాయణ మీరు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా మంచి ప్రగతి సాధించాలని జిల్లాలోని పశుసంపదను పాడి పశువులను పెంపొందించేందుకు కృషి చేయాలని మీకు నా సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇస్తూ గతంలో ధరూరు, ములకలపల్లి లో డాక్టర్ గా పనిచేసినప్పుడు వారి పాత జ్ఞాపకాలను వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గా మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.

# ఎస్ ఎన్ ఎస్ స్టార్చ్ లిమిటెడ్ కంపెనీలో ప్రమాదం

కంపెనీపై మండిపడ్డ కాంగ్రెస్ నాయకుడు సోమనాద్రి పోతురాజు

ఇటిక్యాల జూన్ 03 ( విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గంలో ఇటిక్యాల మండలం సాతర్ల గ్రామానికి చెందిన అజయ్, జింకలపల్లి పరిధిలోని ఎస్ ఎన్ ఎస్ స్టార్చ్ లిమిటెడ్ కంపెనీలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కన్వేయర్ బెల్ట్‌లో కాలు చిక్కుకుని తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం అతను కర్నూలులో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమనాద్రి పోతురాజు కర్నూలులోని రేణుక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అజయ్‌ను పరామర్శించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సోమనాద్రి పోతురాజు మాట్లాడుతూ ఎస్ ఎన్ ఎస్ స్టార్చ్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం కార్మికుల భద్రత విషయంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కంపెనీలో సరైన భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. అంతేకాకుండా, గాయపడిన అజయ్ మైనర్ బాలుడని, బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం అత్యంత తీవ్రమైన విషయం అని ఆరోపించారు. ఈ ఘటనపై కార్మిక శాఖ, ఫ్యాక్టరీల శాఖ, సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని



డిమాండ్ చేశారు. అలాగే కంపెనీ నుంచి వెలువడుతున్న విషవాయువుల కారణంగా పరిసర గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గాలి, నీటి కాలుష్యం పెరుగుతోందని ఆరోపించారు. ఈ అంశాలపై కూడా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కంపెనీ జీఎం వెంకట శ్రీనివాస్ రావు తో మాట్లాడిన సోమనాద్రి పోతురాజు బాధితుడికి అత్యుత్తమ వైద్యం అందించడంతో పాటు తగిన నష్టపరిహారం చెల్లించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. అలాగే మైనర్ బాలుడు పనిచేస్తున్నాడనే ఆరోపణలపై కూడా సంబంధిత అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

# న్యాయవాదుల భద్రత సంక్షేమం అభినందనీయం

## – అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ల మునగారి కృష్ణ



కొత్తకోట జూన్ 03(విజన్ ఆంధ్ర) కొత్తకోట: రాష్ట్రంలో న్యాయవాదుల భద్రత సంక్షేమం పరిరక్షణ అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను సంబంధించి జీవోను జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వనపర్తి జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా న్యాయవాదుల ప్రొటెక్షన్ యాక్ట్ హెల్పర్ రూపకల్పన లో కీలకపాత్ర పోషించిన దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి ని వనపర్తి బార్ అసోసియేషన్ న్యాయవాదులు గజమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ మునగారి కృష్ణ మాట్లాడుతూ న్యాయవాదుల భద్రత సంక్షేమం పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్య అభినందనీయమని అడ్వకేట్ ప్రొడక్షన్ అండ్ హెల్పర్ చట్టం అమోలోకి రావడం న్యాయవాదుల రుతి భద్రతకు సంక్షేమానికి చారిత్రాత్మక ముందడుగుని తెలిపారు. న్యాయవాదులపై జరిగే దాడులు బెదిరింపులు వేధింపులకు అరికట్టేందుకు ఈ చట్టం సమవర్ధ వంతంగా దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు దారా వెంకటేష్, బాలనాగయ్య కే అనంత రాజు, అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ కోర్టు తిరుపతయ్య, త్రినాథ్,చిరంజీవి, నాగ వర్ధన్ రెడ్డి, వనపర్తి బార్ అసోసియేషన్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక వార్డు సభలు



## మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రావు

అయిజ జూన్ 03 (విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమం లో భాగంగా గురువారం నుండి ప్రత్యేక వార్డు సభలు నిర్వహించుచున్నామని మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రావు తెలిపారు. అందులో భాగంగా రేపు అనగా తేదీ 04.06.2026 గురువారం ఉదయం 9:30కు 3వ వార్డు, 15వ వార్డు కలిపి మారెమ్మ గుడి దగ్గర, 7వ వార్డు, 17వ వార్డు కలిపి టాగూర్ స్కూల్ దగ్గర, 10వ వార్డు నందు దుర్గనగర్ ప్రైమరీ గవర్నమెంట్ స్కూల్ దగ్గర నిర్వహించుచున్నాము. ఇట్టి కార్యక్రమం లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ అంశాలపై అవగాహన కల్పించబడుతుంది. కాబట్టి ఇట్టి

# రాపిడో డ్రైవర్ అప్రమత్తతతో గంజాయి రవాణా గుట్టురట్టు

**పార్సెల్‌పై అనుమానం వ్యక్తం చేసి పోలీసులకు సమాచారం**

**డ్రగ్ పెడలర్, కన్స్యూమర్ అరెస్ట్.. కిలో గంజాయి స్వాధీనం**

**సత్తు ఆదర్శ్‌ను శాలువాతో సత్కరించిన డీసీపీ ఎన్. కోటిరెడ్డి**

దుండిగల్, జూన్ 3 (విజన్ ఆంధ్ర): ఒక రాపిడో డ్రైవర్ చూపిన అప్రమత్తతతో గంజాయి రవాణా యత్నం భగ్నమైంది. పార్సెల్‌లో అనుమానాస్పద వస్తువులు ఉన్నట్లు గుర్తించిన రాపిడో డ్రైవర్ వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఒక డ్రగ్ పెడలర్, ఒక డ్రగ్ కన్స్యూమర్ పోలీసులకు చిక్కారు. ఈ ఘటనలో ఒక కిలో గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గత నెల 31వ తేదీన మేడ్చల్ నుంచి గండి మైసమ్మ ప్రాంతానికి ఒక వ్యక్తి రాపిడో ద్వారా పార్సెల్ బుక్ చేశాడు. పార్సెల్ డెలివరీ బాధ్యతను రాపిడో డ్రైవర్ సత్తు ఆదర్శ్ స్వీకరించాడు. అయితే పార్సెల్‌ను పరిశీలించిన సమయంలో అందులో అనుమానాస్పద పదార్థం ఉన్నట్లు ఆదర్శ్‌కు అనిపించింది. వెంటనే ఆయన దుండిగల్ పోలీసులకు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న దుండిగల్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిఘా ఏర్పాటు చేశారు. అనంతరం పార్సెల్‌కు సంబంధించిన వివరాల ఆధారంగా ఒక డ్రగ్ కన్స్యూమర్‌తో పాటు ఒక డ్రగ్ పెడలర్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు ఒక కిలో గంజాయి స్వాధీనం




చేసుకున్నారు. ఈ ఘటనపై దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అప్రమత్తతకు పోలీసుల ప్రశంసలు

డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషించిన రాపిడో డ్రైవర్ సత్తు ఆదర్శ్‌ను కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ అభినందించారు. ఆయనను శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారు. సమాజంలో ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉంటే నేరాలను అరికట్టడం మరింత సులభమవుతుందని ఈ సందర్భంగా డీసీపీ పేర్కొన్నారు. డ్రగ్స్ నియంత్రణలో ప్రజల సహకారం కీలకం డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రజలు అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని అధికారులు సూచించారు. రాపిడో డ్రైవర్ సత్తు ఆదర్శ్ చూపిన అప్రమత్తత ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పోలీసులు అభిప్రాయపడ్డారు.

# రోడ్డు మరమ్మతులు చేపట్టాలి ఎంసీపీఐయూ డిమాండ్




బెల్లంపల్లి, జూన్ 3 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి నుంచి కొత్త బస్టాండ్ వరకు ఉన్న ప్రధాన రహదారిని తక్షణమే మరమ్మతు చేయాలని ఎంసీపీఐయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట రోడ్డు పై నిరసన వ్యక్తం చేసారు.

ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ పట్టణంలో రహదారి పూర్తిగా గుంతలమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గుంతల కారణంగా పలువురు వాహనదారులు ప్రమాదాలకు గురై గాయపడుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందించకపోవడం బాధాకరమని విమర్శించారు. రోడ్లపై పేరుకుపోయిన మట్టిని తొలగించకపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, దుమ్ము కళ్లలో పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. దుమ్ము తొలగించేందుకు లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన యంత్రాన్ని సక్రమంగా వినియోగించడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపల్అధికారులు స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలని, లేకపోతే మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, మండల కార్యదర్శి తోగరి రాహుల్, ఖమ్మం శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి భద్రత..

## ఆత్మగౌరవానికి ప్రతీక : ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల, జూన్ 03 (విజన్ ఆంధ్ర): సొంత ఇంటి కల ప్రతి పేద కుటుంబానికి నిజం కావాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. బుధవారం చేవెళ్ల మండలం చన్వెల్లి, ఇక్కారెడ్డిగూడ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన 8 ఇందిరమ్మ ఇళ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అర్హులైన నిరుపేదలకు గౌరవప్రదమైన నివాస వసతి కల్పించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. సొంత ఇల్లు కుటుంబానికి భద్రతతో పాటు ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తుందని చెప్పారు. కొత్త గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి కుటుంబాలు ఆనందం, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో చన్వెల్లి గ్రామ సర్పంచ్ గుండన్నగారి ప్రభాకర్ రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత, పిఏసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి (డివిఆర్) మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, నాయకులు మధుసూదన్ గుప్తా, మైపాల్ రెడ్డి, పాండు యాదవ్, శంకరయ్య శ్రీనివాస్ గౌడ్ ఎర్ర గోపాల్, అజీజ్ (లియాకత్), ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమృత్ పనులపై పట్టణ సమస్యలపై వినతి

## అదనపు కలెక్టర్‌తో కలిసి పర్యటించిన చైర్‌పర్సన్ స్వాతి...





బెల్లంపల్లి జూన్ 3 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి: పట్టణంలోని పలు అభివృద్ధి పనులను జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతి బుధవారం పరిశీలించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ పర్యటనలో గోదావరి నుంచి మంచినీటిని అందించేందుకు చేపట్టిన అమృత్-2.0 పనులను తనిఖీ చేశారు. పనులు ఆశించిన స్థాయిలో సాగడం లేదని గుర్తించిన అధికారులు, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులతో పాటు కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనంతరం డంపింగ్ యార్డును సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. డంపింగ్ యార్డు సమస్యను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, ప్రత్యామ్నాయంగా రెండు స్థలాలను పరిశీలించారు. పట్టణంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు ఇరిగేషన్ శాఖ అనుమతుల విషయంలో నెలకొన్న సమస్యలను చైర్‌పర్సన్ వివరించగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడారు. ప్రధాన రహదారులను ఆనుకుని నిర్మించిన అక్రమ షెడ్లను తొలగించాలని, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రోడ్లపై వ్యాపారాలు నిర్వహిస్తున్న చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. పట్టణంలో ఇళ్లు, స్థలాల రిజిస్ట్రేషన్లు జరగక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, వాటిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్‌తో పాటు కౌన్సిలర్లు అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం పలు బస్తీల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై జీలుగ విత్తనాలు

బెల్లంపల్లి జూన్ 3 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి మండల రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయశాఖ అధికారులు ప్రేమ్ కుమార్ తెలిపారు. బెల్లంపల్లి మండలానికి 333 బస్తాల జీలుగ విత్తనాలు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ విత్తనాలను పీఏసీఎస్ ద్వారా రైతులకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. 30 కిలోల బస్తా పూర్తి ధర రూ.4,905 కాగా, ప్రభుత్వ సబ్సిడీతో రైతులు రూ.2,453 చెల్లించి పొందవచ్చని తెలిపారు. వరి సాగు చేపట్టనున్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. విత్తనాల కోసం రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారులను (ఏఈవోలు) సంప్రదించాలని వ్యవసాయ అధికారి తెలిపారు. పచ్చి ఎరువుగా జీలుగ సాగు చేయడం వల్ల నేల సారం పెరిగి, తదుపరి పంటలకు ప్రయోజనం చేకూరుతుందని వారు పేర్కొన్నారు.

# హరీష్ రావు జన్మదిన వేడుకల్లో హరిత సందేశం..

## మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపిన కేసారం నరేందర్



చేవెళ్ల, జూన్ 03 (విజన్ ఆంధ్ర): మొక్కలు నాటడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించగలం అని ముడిమ్యాల్ పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్ అన్నారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదినం సందర్భంగా బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు, ముడిమ్యాల్ పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. హరీష్ రావు ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బూర్ల శ్రీనివాస్, కుమార్, కావాలి రామకృష్ణ, కర్రే మధుసూదన్, కృష్ణ, సత్యనారాయణ, శంకర్, జగదీశ్, వినీత్ రెడ్డి, ధనుష్, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరికల్లాలు కాల్చొద్దు: రైతులకు

## వ్యవసాయ శాఖ హెచ్చరిక

బెల్లంపల్లి జూన్ 3 విజన్ ఆంధ్ర : వరి పంట కోత అనంతరం మిగిలే కల్లాలను రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్చవద్దని బెల్లంపల్లి వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. కల్లాలను కాల్చడం వల్ల భూమిలో పంటలకు పోషకాలు అందించే సూక్ష్మజీవులు నశించి, నేల సారవంతత దెబ్బతింటుందని తెలిపారు. అంతేకాకుండా కల్లాల దహనం కారణంగా గాలి, వాతావరణ కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రతి కూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. అగ్నిప్రమాదాల వల్ల సమీప రైతుల పంటలు, ఆస్తులు దగ్ధమయ్యే ప్రమాదం ఉండటంతో పాటు ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. గత వారం చంద్రవెల్లి గ్రామంలో రైతులకు కల్లాల దహనం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. రైతులు పంట అవశేషాలను భూమిలో కలపడం లేదా ఇతర ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. ఎవరైనా వరికల్లాలను కాల్చుతున్నట్లు గుర్తిస్తే వారిని వారించి, వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

# నకిలీ పోలీసుల ముఠా గుట్టురట్టు









## వ్యాపారులను టార్గెట్‌గా చేసుకుని హైటెక్ దోపిడీలు.. నలుగురు అరెస్ట్

## హరియాణా సస్పెండెడ్ కానిస్టేబుల్ శిక్షణతో నేరాలకు పాల్పడిన ముఠా

## ఖాకీ యూనిఫాంలు, ఫేక్ ఐడీలు, తుపాకులు, హ్యాండ్‌కఫ్స్ స్వాధీనం

## కిడ్నాప్ చేసి రూ.5.26 లక్షలు దోచుకున్న నిందితులు

## ట్రాఫిక్ చలాన్లు, సీసీటీవీ ఫుటేజీలు, ఫేషియల్ రికగ్నిషన్‌తో ఛేధించిన పోలీసులు

## పరారీలో ఉన్న ఇద్దరు నిందితుల కోసం గాలింపు

జీడిమెట్ల, జూన్ 3 (విజన్ ఆంధ్ర) :పోలీసుల వేషధారణలో తిరుగుతూ వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని కిడ్నాప్‌లు, దోపిడీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర నకిలీ పోలీసుల ముఠాను జగద్గిరిగుట్ట పోలీసులు, కూకట్పల్లి సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో అరెస్టు చేశారు. ముఠాకు చెందిన నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి తుపాకులు, ఖాకీ యూనిఫాంలు, ఫేక్ ఐడీ కార్డులు, హ్యాండ్‌కఫ్స్, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ కోటిరెడ్డి బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు.

**జైలు పరిచయం.. నేరాలకు పునాది**

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రౌడీషీటర్ నాగరాజు రఘువర్మ అలియాస్ కార్తికేయ (ఏ-1), హరియాణాకు చెందిన సస్పెండెడ్ కానిస్టేబుల్ సునీల్ కుమార్ తదితరులు గతంలో జైలులో పరిచయం అయ్యారు. జైలు నుంచి విడుదలైన తర్వాత నాగరాజు మాస్టర్‌మైండ్‌గా, సునీల్ కుమార్ పోలీసు విధానాలపై అవగాహనతో ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. ఫేక్ పోలీసు గుర్తింపు కార్డులు, ర్యాంక్ బ్యాడ్జీలు, తుపాకులు, హ్యాండ్‌కఫ్స్ సమకూర్చుకుని తమ వాహనాల్లోనే ఒక నకిలీ పోలీసు వ్యవస్థను సృష్టించారు.

**వ్యాపారిని కిడ్నాప్ చేసి రూ.5.26 లక్షల దోపిడీ**

కూకట్పల్లిలోని జయనగర్‌కు చెందిన వ్యాపారి కావూరి పూర్ణచంద్రరావును లక్ష్యంగా చేసుకున్న ఈ ముఠా, మే 18, 2026న జగద్గిరిగుట్ట శోభోదయ కాలనీ సమీపంలో అతడిని అడ్డగించింది. తాము హరియాణా పోలీసులమని, అతనిపై క్రిమినల్ కేసు నమోదైందంటూ బెదిరించారు. నమ్మకం కలిగించేందుకు వీడియో కాల్ ద్వారా మరో వ్యక్తిని ఉన్నతాధికారిగా పరిచయం చేశారు. అనంతరం బాధితుడిని బలవంతంగా కారులో ఎక్కించుకుని సూర్యాపేట వైపు తీసుకెళ్లారు. మార్గమధ్యలో బెదిరింపులకు గురిచేస్తూ ఏటీఎంల ద్వారా నగదు డ్రా చేయించడంతో పాటు ఫోన్‌పే, ఆన్‌లైన్ బ్యాంకింగ్ లావాదేవీల ద్వారా మొత్తం రూ.5.26 లక్షలు దోచుకున్నారు. అనంతరం అతడిపై దాడి చేసి మొబైల్ సిమ్ కార్డు లాక్కొని, ఒక సాధారణ ఫోన్ ఇచ్చి నిర్మానుష్య ప్రాంతంలో వదిలేసి పరారయ్యారు.

**టెక్నాలజీతో ఛేదించిన పోలీసులు**

బాధితుడి ఫిర్యాదు మేరకు జగద్గిరిగుట్ట పోలీసులు, కూకట్పల్లి సీసీఎస్ బృందాలు దర్యాప్తు ప్రారంభించాయి. సీసీటీవీ ఫుటేజీలు, ట్రాఫిక్ చలాన్లు, మొబైల్ డేటా విశ్లేషణ, ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ (యాంబిస్ యాప్) సహాయంతో నిందితుల కదలికలను గుర్తించారు. పక్కా ఆధారాలతో ముఠా సూత్రధారి నాగరాజు రఘువర్మతో పాటు యశ్వంత్ సింగ్, సత్యభాన్ సింగ్, నాగేంద్ర వర్మలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

నిందితుల వద్ద నుంచి ఖాకీ యూనిఫాంలు, నకిలీ ఐడీ కార్డులు, తుపాకులు, హ్యాండ్‌కఫ్స్, మొబైల్ ఫోన్లు, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ముఠాకు శిక్షణ ఇచ్చిన సస్పెండెడ్ కానిస్టేబుల్ సునీల్ కుమార్, మరో సభ్యుడు ప్రదీప్ కుమార్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

**నేర చరిత్ర కలిగిన ముఠా**

ముఠా ప్రధాన సూత్రధారి నాగరాజు రఘువర్మపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో కలిపి 12 కేసులు నమోదై ఉన్నాయని డీసీపీ తెలిపారు. గతంలో మాదాపూర్, కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ల పరిధిలో అతనిపై రెండుసార్లు పీడీ యాక్ట్ నమోదైంది. పోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్‌గా కూడా గుర్తింపు పొందాడు. అరెస్టైన మరో నిందితుడు యశ్వంత్ సింగ్ గతంలో చోరీ కేసులో నిందితుడిగా ఉండగా, పరారీలో ఉన్న ప్రదీప్ కుమార్ మిశ్రాపై తెలంగాణలోనే 14 ఆస్తి నేర కేసులు ఉన్నాయి. సత్యభాన్ సింగ్‌పై దుండిగల్, ఆర్సీ పురం పోలీస్ స్టేషన్లలో దోపిడీ కేసులు నమోదు కాగా, నాగేంద్ర వర్మపై అబిడ్స్, చిలకలగూడ, సైదాబాద్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఐదు కేసులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

**అప్రమత్తంగా ఉండాలి : డీసీపీ**

పోలీసుల పేరుతో ఎవరైనా వచ్చి విచారణ పేరుతో తీసుకెళ్లాలని ప్రయత్నించినా, డబ్బులు డిమాండ్ చేసినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా డయల్-100ను సంప్రదించాలని డీసీపీ కోటిరెడ్డి ప్రజలకు సూచించారు. పోలీసుల వేషధారణలో నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**దర్యాప్తు బృందానికి డీసీపీ అభినందనలు..**

ఇక కేసు చేదనలో సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, అడిషనల్ డీసీపీ పురుషోత్తం పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించిన అధికారులు కుత్బుల్లాపూర్ ఎ సి పి బాలగంగి రెడ్డి, నాగేశ్వర్ రావు (క్రైమ్స్ ఏసీపీ), పి. నరేంద్ర రెడ్డి (జగద్గిరిగుట్ట డీఐ), కె. రవికుమార్ (సీసీఎస్ ఇన్స్పెక్టర్), కానిస్టేబుళ్లు పురాన్ దాసు, నరేష్, నరేష్ గౌడ్, సుమ, కూకట్పల్లి సీసీఎస్ టీమ్ ఎస్ ఐ నరసింహ, ఎలియాజర్, అర్జున్ కుమార్, అంజి, అస్గర్, చందర్ లను డీసీపీ కోటిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. వారికి రివార్డ్ అందేవిధంగా సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు.









## తల్లాడ మండలం అన్నారు గూడెంలో స్వర్గీయ దుగ్గినేని రావమ్మ కి ఘన నివాళులు -టిడిపి రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి రామనాథం



తల్లాడ మండలం జూన్, 2 విజన్ ఆంధ్ర అన్నారుగూడెం గ్రామానికి చెందిన స్వర్గీయ దుగ్గినేని రావమ్మ ఇటీవల పరమపదం చిన నేపథ్యంలో, బుధవారం వారి స్వగృహంలో నిర్వహిం చిన దశదిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారిపవిత్ర స్మృతులను స్మరించ కున్నారు. ఈ సందర్భంగా రావమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు టిడిపి నాయకులు వాసిరెడ్డి రామనాథం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతినితెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సరికొండ శ్రీనివాసరాజు, కూచిపూడి వెంకటేశ్వర్లు కొమ్మినేని వెంకటేశ్వర్లు, రావూరి రవిప్రసాద్,కొమ్మినేని సత్యనారాయణ,నరసింహారావు ,గోర్లరవి ,రవి,బంధువులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొని స్వర్గీయ రావమ్మ కి ఘన నివాళు లు అర్పించారు. రావమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నరు.

## నేర నియంత్రణలో ప్రజలు భాగస్వాములు కావాలి :సిఐ రమణ మూర్తి.

జన్నారం,జూన్ 03 (విజన్ ఆంధ్ర) : నేర నియంత్రణలో ప్రజలు భాగస్వాములు అయి అపరిచితులు గానీ, అనుమా నితులు గానీ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లక్సెట్టిపేట సీఐ రమణమూర్తి తెలిపారు. రామగుండం కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం రోజున జన్నారం మండల కేంద్రంలోని గాంధీ నగర్ లో జన్నారం లక్సెట్టిపేట ఎస్సై లు ఉదయ్ కిరణ్,సురేష్ లతో కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా గాంధీ నగర్ లోని ఇంటింటిని పోలీ సులు క్షుణ్ణంగా తనిఖీలు చేసి సరైన వాహన పత్రాలు, నెంబ ర్ ప్లేట్ లేని దాదాపు 50 ద్విచ క్ర వాహనాలను పట్టుకున్నా రు. అనంతరం సిఐ రమణ మూర్తి మాట్లాడుతూ నేరాల నియంత్రణకు ప్రజలు సహక రించాలని కోరారు. గంజా యి ,మత్తు పదార్థాలకు,చెడు వ్యసనాలకు యువత బానిస లు కాకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారిపై నిఘా ఉంచాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా



హెల్మెట్ ధరించి, సరైన వాహనపత్రాలు దగ్గర ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్డన్ సెర్చ్ లో జన్నారం, దండెపెల్లి, లక్సెటిపేట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం.. ప్రమాదకరంగా మారిన స్టే వైర్.

### అధికారులు స్పందించి వెంటనే తొలగించాలని గ్రామస్థుల విజ్ఞప్తి

టేకులపల్లి, జూన్ 03 (విజన్ ఆంధ్ర). టేకులపల్లి మండలంలోని గోల్యతండా గ్రామంలో సీసీ రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభం, దానికి అనుసంధానంగా ఉన్న స్టే వైర్ స్థానికులకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గ్రామానికి చెందిన భూక్యా లాలు బోడ హచయ ఇంటి ముందు ఉన్న ఈ విద్యుత్ స్తంభం రాకపోకలకు అడ్డంకిగా మారడమే కాకుండా ప్రమాదాలకు కారణమయ్యే పరిస్థితి నెలకొంది.గ్రామస్థుల కథనం ప్రకారం, వర్షాలు కురిసే సమయంలో స్టే వైర్‌కు విద్యుత్ సరఫరా వచ్చే అవకాశాలు ఉన్నాయని, దీంతో దానిని తాకిన వారికి ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉందని చెబుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు రోడ్డపై ఆడుకుంటూ స్టే వైర్‌ను పట్టుకునే అవకాశం ఉ ండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు భయాందోళనలకు గురవుతున్నారు.సీసీ రోడ్డు నిర్మాణ సమయంలోనే విద్యుత్ స్తంభాన్ని పక్కకు మార్చాల్సి ఉండగా, ఇప్పటికీ రోడ్డు మధ్యలోనే కొనసాగడం పట్ల గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు, ఉన్నతాధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం మరియు స్టే వైర్‌ను తొలగించి లేదా సురక్షిత ప్రాంతానికి తరలించాలని కోరుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ప్రజల ప్రాణాలను కాపాడాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.



ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని గోల్యతండా ప్రజలు కోరుతున్నారు.

## తల్లాడ మండలశీ లో పలు కార్యక్రమలకు హాజరైన మట్ట దయానంద్



తల్లాడ మండలం జూన్ 3 విజన్ ఆంధ్ర తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో ఇందిరమ్మ నూతన గృహప్రవేశానికి హాజరైన మట్ట దయానంద్,అనంతరం తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామ పంచాయతీ లో జగన్నాథ పురం గ్రామానికి చెందిన రోడ్ ఆక్సిడెంట్ లో చనిపోయిన కుటుంబాలను లింగం నరసింహారావు, మేడ వెంకయ్య వారి కుటుంబా లను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ పరామర్శిం చారు. ఈ కార్యక్రమం లో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వారు గోడుగు నూరు లక్ష్మారెడ్డి వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్, దీవెల కృష్ణయ్య, గణేశుల రవి, మల్లారం గ్రామానికి చెందిన ఎర్రి నరసింహారావు, బిల్లుపాడు సర్పంచ్ ఎనిక కృష్ణవేణి, కొత్త వెంకటగిరి సర్పంచ్ దీవెల వెంకటేశ్వర రావు, ఉప సర్పంచ్ రుద్రాక్ష రామకృష్ణ చారి వీరంతా కలిసి ఈ కుటుంబాలకు వారి మరణం చాలా బాధాకరం అని కుటుంబసభ్యులను పరామర్శించారు.

## మాలపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 3 సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని మాలపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల మల్లికార్జున్ అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ప్రజా పాలన అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పేద కుటుంబాలకు వైద్యం అందించాలని చేయూతను అందిస్తూ ఎన్నో కుటుంబాలకు పెద్దదిక్కుగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తున్నదన్నారు. ప్రజలకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా సాగుతుందని తెలియజేస్తూ హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక శ్రద్ధతో నియోజకవర్గాన్ని విద్యా వైద్యం ఇండస్ట్రియల్ రంగాలలో ముందుకు దూసుకు పోతున్నదని, మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెన్న ఎల్లయ్య,దండి విద్యాసాగర్,సొల్లు రవీందర్ లకు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ



స్పోర్ట్స్ ఇంచార్జ్ వెన్న రాజు,గ్రామ ఉప సర్పంచ్ బత్తుల శ్రీనివాస్. సొల్లు రామస్వామి, బత్తుల హనుమంతు, సొల్లు రజనీకాంత్, గుండాల ప్రశాంత్, వెన్న సారయ్య, సొల్లు సాయిలు,గీకురు పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి...

కుల్కచర్ల, జూన్, 03 (విజన్ ఆంధ్ర): గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు పీరంపల్లి సర్పంచి వెంకటయ్య తెలిపారు. కుల్కచర్ల మండలం పీరంపల్లి చౌరస్తాలో తాగు నీటి సమస్యను పరిష్కరించడానికి పైపు లైన్ ఏర్పాటు చేయించారు. సర్పంచి మాట్లాడుతూ. గ్రామంలో ఎప్పటికప్పుడూ నీటి సమస్యను పరిష్కరించడానికి తమ వంతు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వేసవికాలం ఉ న్నందున ప్రజలు నీటిని వృథా పొదుపుగా ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



లక్షెట్టిపేట జూన్ 03,(విజన్ ఆంధ్ర) పట్టణంలోని ఆంధ్ర బోర్ సమీపంలో బొమ్మరిల్లు బిర్యాని పాయింట్ లో ఉరివేసుకొని కొత్తూరు గ్రామానికి చెందిన సునారికారి మహేష్ అనే 41 సంవత్సరాల యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయాడని ఎస్సై గోపతి సురేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, మృతుడు గత కొంతకాలంగా ఆన్లైన్ గేమ్ లో అలవాటు పడి సుమారు 10 లక్షల వరకు వివిధ వ్యక్తుల వద్ద అప్పులు, వివిధ లోన్లు తీసుకున్నాడు. నిన్న ఒక లోను సంబంధించిన వ్యక్తి వచ్చి తన లోన్ డబ్బులు చెల్లించాలని నిలదీశాడు. రేపు కడతానని నచ్చజెప్పి పంపించాడు. లోన్ వ్యక్తి వచ్చి వెళ్ళినప్పటి నుండి దిగులుగా ఉంటూ తన భార్యతో అప్పుల వాళ్ళు ఆగడం లేదు అప్పులు తీర్చడం ఎలా అంటూ బాధపడితే కుటుంబ సభ్యులు ఓదార్చి పడుకున్నారు. బుధవారం ఉదయం హోటల్ కి వెళ్లి చూసే సరికి హోటల్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య సునారికారి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# పద్య గానంతో మెప్పించిన డా. బొడ్డోజు మల్లయాచారి

విజన్ ఆంధ్ర(03)హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్క రించుకుని, రవీంద్ర భారతిలో తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వీయ పద్య గాన కార్యక్రమంలో ప్రముఖ కవి, సాహితీవేత్త డా.బొడ్డోజు మల్లయాచారి తన ప్రతిభతో సభికులను ఆకట్టుకున్నారు, నల్లగొండ జిల్లా చండూరు మండలం కొండాపురం గ్రామానికి చెందిన డా. మల్లయాచారి తెలంగాణ చరిత్ర, సాహిత్య వారసత్వం, సంస్కృతి, భాషా వైభవాన్ని ప్రతిబింబించే పద్యాలను ఆలపించి, విశేష ప్రశంసలు అందుకున్నారు, ఆయన పద్యగానం సభలోని సాహిత్యా భిమానులను అలరించింది, ఈసందర్భంగా ఆయన సాహిత్య సేవలను గుర్తిస్తూ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.నామోజు బాలాచారి ఘనంగా సత్కరించారు, సత్కారం అనంతరం డా. మల్లయాచారి మాట్లాడుతూ తెలంగాణ సాహిత్య అకాడమీ వేదికపై తన పద్యాలను వినిపించి గౌరవం పొందడం ఆనంద దాయకమని, ఈగుర్తింపు తనలో మరింత సాహిత్య సృజనకు ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు, డా.



మల్లయాచారికి లభించిన ఈ గౌరవంపై సాహిత్యా భిమానులు, కవులు, విద్యా వేత్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు, ఈకార్యక్రమం తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే వేదికగా నిలిచింది

## ఇందిరమ్మ ఇళ్లు సరే ....

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పంచరా.

### మంత్రి పొంగులేటి మరిచి పోయారా ?
### ఎమ్మెల్యే కు పంచాలనే ఆలోచన ఉందా ?
### తహసిల్దార్ సార్ మరిచి పోయారా?
### కలెక్టర్ స్నేహ శబరష్ చొరవ తీసుకోవాలి.

తొర్రూరు జూన్ 03 ( విజన్ ఆంధ్ర) తొర్రూర్ మున్సిపల్ పరిధిలో గత బిఆర్ఎస్,ప్రభుత్వం,ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇల్లు తొరూర్ గోపాలగిరి దగ్గర 284 ఇళ్లను మంజూరు చేసి పూర్తిచేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పంచ లేకపోయారు. కలెక్టర్ స్నేహ శబరిస్ చొరవ తీసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంచాలి అని పేద ప్రజలు ఆశతో చూస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్రెడ్డి మాట్లాడుతూ అర్హులైన పేదలకు గెలిచిన వెంటనే పంచుతామని తొర్రూర్ పట్టణ ప్రజలకు హామీ ఇచ్చినారు. హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు దాటిన లబ్ధిదారులకు ఎందుచేతనో మంచ లేక పోతున్నారు. మున్సిపల్ ఎన్నికల ముందు సిపిఎం నాయకులు పేద ప్రజలతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రభుత్వ అనుమతి లేకుండా స్వాధీనపరుచుకున్నారని సిపిఎం నాయకులు పై కేసులు పెట్టి వారిని పోలీసు బందోబస్తుతో ఖాళీ చేయించి తహసిల్దార్ జి శ్రీనివాస్ తో పేద ప్రజలకు మూడు నెలల్లో పంపిణీ పూర్తి చేస్తామని అర్హులైన వారికి తప్పక అందిస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం మళ్ళీ స్వాధీన పరుచుకున్నది. మున్సిపల్ ఎన్నికల



ముందు రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తొర్రూర్ మున్సిపాలిటీని దత్తత తీసుకొని ఎన్నికల ముందు అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని పేద ప్రజలకు హామీలు ఇచ్చినారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తయి నెలలు గడుస్తున్న పేద ప్రజలకు డబల్ బెడ్ రూములు పంచుదామని ఆలోచన అధికారులకు గాని ప్రజా ప్రతినిధులకు గాని అలాంటి ఆలోచన లేకపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా తొర్రూర్ మున్సిపాలిటీలో జాగలేని పేదలను గుర్తించి వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు లబ్ధిదారులకు అందించాలని పేద ప్రజలు కోరుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం పట్టా ఆసంగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లను పంచుతామనే ఆలోచన ఉన్న తొర్రూర్ లో ముందడుగు పడక పోవడం కిరా ఇళ్లలో నివసించేవారు ఇప్పటికే బాధపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు మున్సిపల్ చైర్మన్ కమిషనర్ కౌన్సిలర్లు ముందడుగు వేసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంచే అడుగు ముందుకు పడేటట్లు చూడాలని తొర్రూర్ ప్రజలు కోరుతున్నారు.

# నేల ఆరోగ్య పరిరక్షణపై రైతులకు అవగాహన




బెల్లంపల్లి, జూన్ 3 విజన్ ఆంధ్ర ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా తాండూర్ మండలంలోని గంపలపల్లి గ్రామంలో బుధవారం రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యకరమైన నేల--శక్తివంతమైన రైతు--సమృద్ధి భారతదేశం అనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమంలో నేల సారాన్ని పెంపొందించే పద్ధతులు,సహజ వనరుల సంరక్షణ, పంటల ఉత్పాదకత పెంపుపై రైతులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ సబ్ ప్లాన్ కింద రైతులకు కంది విత్తనాలు, పీపీ కిట్లను కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఉచితంగా పంపిణీ చేశారు.
జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చడం వల్ల నేలలోని సూక్ష్మజీవులు నశించి భూసారం దెబ్బతింటుందని తెలిపారు. పంట అవశేషాలను పొలాల్లోనే సేంద్రియ ఎరువులుగా వినియోగించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రాజనరేందర్, కేవీకే శాస్త్రవేత్తలు మహేష్, సాధ్వి, మండల వ్యవసాయ అధికారి సుష్మ, అసలాపూర్ గ్రామ సర్పంచ్, వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక, గంపలపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

మంత్రి ఆదేశించారు.సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రాకపోకలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని పోలీసు అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో, జిల్లా ఎస్.పి డి.జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ, అదనపు కలెక్టర్ జె. ఎల్. బి హరిప్రియ,ఇరిగేషన్ ఎస్.ఈ సత్యనారా యణ రెడ్డి, జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి,డి.ఆర్.డీ.ఓ నర్సింహులు, ఆర్.డి.ఓ నవీన్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు,

# నేల ఆరోగ్య పరిరక్షణపై రైతులకు అవగాహన

బెల్లంపల్లి, జూన్ 3 విజన్ ఆంధ్ర ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా తాండూర్ మండలంలోని గంపలపల్లి గ్రామంలో బుధవారం రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యకరమైన నేల--శక్తివంతమైన రైతు--సమృద్ధి భారతదేశం అనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమంలో నేల సారాన్ని పెంపొందించే పద్ధతులు,సహజ వనరుల సంరక్షణ, పంటల ఉత్పాదకత పెంపుపై రైతులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ సబ్ ప్లాన్ కింద రైతులకు కంది విత్తనాలు, పీపీ కిట్లను కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఉచితంగా పంపిణీ చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చడం వల్ల నేలలోని సూక్ష్మజీవులు నశించి భూసారం దెబ్బతింటుందని తెలిపారు. పంట అవశేషాలను పొలాల్లోనే సేంద్రియ ఎరువులుగా వినియోగించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో



సహాయ వ్యవసాయ సంచాలకులు రాజనరేందర్, కేవీకే శాస్త్రవేత్తలు మహేష్, సాధ్వి, మండల వ్యవసాయ అధికారి సుష్మ, అసలాపూర్ గ్రామ సర్పంచ్, వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక, గంపలపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

## – అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగపెల్లి ఐలయ్య



అక్కన్నపేట, జూన్ 3: విజన్ ఆంధ్ర నిన్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం, తెలంగాణ ఉద్యమం గురించి చేసిన వ్యాఖ్యలను అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగపెల్లి ఐలయ్య తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఎవరి దయాదాక్షిణ్యాలతోనో, రాజకీయ ఒప్పందాలతోనో ఏర్పడలేదని, లక్షలాది మంది ప్రజల పోరాటాలు, వేలాది మంది అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. "మా భూములు మావి, మా నీళ్లు మావి, మా పాలన మాది" అనే నినాదంతో తెలంగాణ ప్రజలు దశాబ్దాల పాటు ఉద్యమం చేశారని, రైతులు, విద్యార్థులు, మహిళలు, కార్మికులు, ఉద్యోగులు తమ జీవితాలను పణంగా పెట్టి రాష్ట్ర సాధన కోసం పోరాడారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను, అమరవీరుల త్యాగాలను తక్కువ చేసి మాట్లాడటం తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్య అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకోవాల్సిన సమయంలో ఇటువంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు ప్రతి ఒక్కరూ గౌరవం ఇవ్వాలని ఆయన కోరారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను తెలుసుకుని మాట్లాడాలని, రాష్ట్ర సాధన వెనుక ఉన్న త్యాగాలను గుర్తించాలని పవన్ కళ్యాణ్‌కు సూచించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎలాంటి వ్యాఖ్యలనైనా ప్రజలు సహించరని జంగపెల్లి ఐలయ్య హెచ్చరించారు.

# వ్యవసాయ, పోలీసు శాఖల సంయుక్త తనిఖీలు

## నిబంధనలు పాటించని వారిపై చర్యలు తప్పవు

## జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ



బెల్లంపల్లి, జూన్ 3 విజన్ ఆంధ్ర తాండూర్ మండలంలోని విత్తనాల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, సహాయ వ్యవసాయ సంచాలకులు రాజు నరేందర్, మండల వ్యవసాయ అధికారి సుష్మా ఆధ్వర్యంలో పోలీసు శాఖ అధికారులతో కలిసి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లో విత్తనాల నాణ్యత, నిల్వలు, లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, విక్రయ రికార్డులను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని దుకాణ నిర్వాహకులకు సూచించారు. నిబంధనల ఉల్లంఘనలు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మధిరలో ఘనంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు

## కేసీఆర్ పాలనలో మధిరలో ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి ప్రదాత హరీష్ రావు...మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర,జూన్3(విజన్ఆంధ్ర)మాజీ రాష్ట్ర మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు పుట్టిన రోజు సందర్భంగా మధిర లో బీ.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా మధిర పట్టణం లోని 100 పడకల ఆసుపత్రి వద్ద జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు పండ్లు, మజ్జిగ ప్యాకెట్ అందించారు. ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ కేసీఆర్ గారి పాలనలో మధిర ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు 100 పడకల ఆసుపత్రి కోసం 34 కోట్ల రూపాయలను ఆనాడు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న తన్నీరు హరీష్ రావు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అలానే ఆసుపత్రి నిర్మాణం కూడా శరవేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. హరీష్ రావు గారు ఆరోగ్య, ఆర్థిక శాఖల్లో తనదైన ముద్ర వేసారని రాష్ట్ర స్థితిగతుల పై పూర్తి అవగాహన ఉన్న గొప్ప నాయకుడుహరీష్రావుఅన్నారు.కార్యక్రమం లో మధిర సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్, నాయకులు పల్లపోతు వెంకటేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు చిత్తారు నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు, అరిగె శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, తాళ్లూరి హరీష్ బాబు, అబ్బూరి రామన్, ఇక్బాల్, వంకాయలపాటి నాగేశ్వరరావు, భువనగిరి నారాయణ రావు, ఆళ్ల నాగబాబు, గద్దల స్వామి, సత్యనారాయణ రెడ్డి, చిదిరాల రాంబాబు, శ్రీను, దిల్ కుమార్, కాకుమాను కృష్ణమూర్తి సహ పలువురు పాల్గొన్నారు.

# నిజాం చక్కెర కర్మాగారాన్ని తెరిపించాలి...



బోధన్, జూన్ 03(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ లో గల నిజాం షుగర్ ఫ్యాక్టరీ ప్రధాన గేటు ఎదుట కార్మికులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు నాగుల రవిశంకర్ గౌడ్, ఉపేందర్ లు మాట్లాడుతూ 11 సంవత్సరాల నుంచి షుగర్ ఫ్యాక్టరీ లే ఆఫ్ లో పెట్టారని గుర్తు చేశారు. షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు రావలసిన వేతన బకాయిలు ఇప్పించి నిజాం షుగర్స్ ఫాక్టరీని తెరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే తెరిపిస్తామని,ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చిన రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి లు నేటి వరకు సమస్య పరిష్కరించలేదన్నారు. ప్రధాన ప్రతిపక్షం కనీసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని ప్రశ్నించకపోవడం దారుణమన్నారు. ఈ సమస్యపై కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ అధినేత్రి కవిత కొట్లాడితే కార్మికులు రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు బాలకృష్ణ, రాజారాం, దేవదాసు, కార్మికులు బాలచందర్, భాస్కర్, బిక్షపతి, భూమయ్య, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదాతలకు ప్రశంసా పత్రము అందజేసి, అభినందించిన మధిర మునిసిపల్ కమిషనర్

మధిర,జూన్3(విజన్ ఆంధ్ర)మధిర వాస్తవ్యులు వెచ్చా వీరభద్రరావు,రామకృష్ణ లు తమ తల్లి సత్యావతి గారు 23/5/2026 న పరమపదించగా వారి నేత్రాలను ఖమ్మం నేత్ర నిధి ద్వారా దానం చేయగా, అట్టి కార్నియాలు అమర్చి ఇరువురు అంధులకు చూపు నొసంగటం జరిగింది. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం ఖమ్మం నేత్ర నిధి బాధ్యులు, తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవరపు నాగేశ్వరరావు నేత్రదాత కుటుంబ సభ్యులకు, మధిర మున్సిపల్ కమిషనర్ శామ్యూల్ బెనెడిక్ట్ ఇజ్రాయిల్ పాల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రము మరియు జ్ఞాపిక ను అందజేశారు.నేత్రదానానికి సహకరించిన నేత్రదాత కుటుంబ సభ్యులకు, తమ విలువైన సమయాన్ని కేటాయించి ఈ కార్యక్రమానికి విచ్చేసి ప్రశంసా పత్రం, జ్ఞాపిక తమ చేతుల మీదుగా బహూకరించి నేత్రదాన కార్యక్రమాన్ని ప్రోత్సహించిన కమిషనర్ గారికి, మాధవరపు నాగేశ్వరావు కృతజ్ఞతలు తెలిపారు



# బోధన్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక...

బోధన్, జూన్ 03(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలో ఈ నెల 4,6,8,10తేదీలలో ఉదయం 8నుండి 10గంటల వరకు ప్రజా పాలన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చెసే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ను నేదు గురువారం 1 నుండి 10 వార్డుల ప్రజలు, 6న 11 నుండి 20వ వార్డుల ప్రజలు, 6న 21నుండి 29వ వార్డు ప్రజలు, 8న 30నుండి 38వార్డుల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే బోజ్జు

## - సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్, జూన్ 03, (విజన్ ఆంధ్ర) : ఖానాపూర్ మండలం బాదన్ కుర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభించిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. ముందుగా టెంకాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి, లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదవారి సొంతింటి కల నెరవేరుతుం దని ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. లబ్ధిదారు ఎమ్మెల్యే బోజ్జును శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామస్తులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లిలో తడి-పొడి చెత్త బుట్టల పంపిణీ

## గ్రామ పరిశుభ్రతకు సర్పంచ్ రాజు ముందడుగు



చౌటుకూర్ జూన్ 03 (విజన్ ఆంధ్ర) :- మండలంలోని పరిధిలోని లింగంపల్లి గ్రామపంచాయతీలో గ్రామ పరిశుభ్రతను మెరుగుపరచడం, చెత్త నిర్వహణను శాస్త్రీయ పద్ధతిలో అమలు చేయడం లక్ష్యంగా ప్రతి ఇంటికి తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరించేందుకు చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చౌటుకూరు ఎంపీడీవో కే. శంకర్ మాట్లాడుతూ గ్రామస్తులందరూ రేపటి నుంచి తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి సంబంధిత బుట్టల్లో వేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామ పరిశుభ్రతకు ఇది ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ప్రతి ఇంటికి చెత్త బుట్టలను పంపిణీ చేసి స్వచ్ఛమైన గ్రామ నిర్మాణానికి కృషి చేస్తున్న గ్రామ సర్పంచ్ రాజును ఎంపీడీవో అభినందించారు. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి సహకరించి పరిశుభ్రమైన వాతావరణం కోసం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పి. సువర్ణ, పంచాయతీ కార్యదర్శి షూలామతి, ప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా నిర్వహణపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# సేవా కార్యక్రమాలతో ఘనంగా హరీష్‌రావు జన్మదిన వేడుకలు

## చిల్కానగర్‌లో ఉచిత వైద్య, రక్తదాన శిబిరాల నిర్వహణ






ప్రజా సంక్షేమానికి హరీష్‌రావు సేవలు ఆదర్శం : రాగిడి లక్ష్మారెడ్డి

కుత్బుల్లాపూర్, జూన్ 3 (విజన్ ఆంధ్ర): మాజీ మంత్రి, ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదిన వేడుకలను ఉప్పల్ నియోజకవర్గంలోని చిల్కానగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకులు సేవా కార్యక్రమాల నడుమ ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జన్మదినాన్ని పురస్కరించుకుని ఉచిత వైద్య పరీక్షల శిబిరంతో పాటు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి కేక్ కట్ చేసి హరీష్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, రైతు సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం హరీష్‌రావు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే నాయకుడిగా హరీష్‌రావు ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయన జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడం ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఉచిత వైద్య శిబిరానికి స్థానిక ప్రజలు విశేషంగా స్పందించి వైద్య సేవలను వినియోగించుకున్నారు. అలాగే రక్తదాన శిబిరంలో యువత ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన ప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపేట్ జంక్షన్‌కు ట్రాఫిక్ విముక్తి

## జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసుల చర్యతో రద్దీకి చెక్

## సిమెంట్ బ్లాకులతో నియంత్రణ.. యూ-టర్న్‌తో సాఫీగా వాహనాల రాకపోకలు





దుండిగల్, జూన్ 3: (విజన్ ఆంధ్ర); బాచుపల్లి నుంచి ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్--4 వైపు వెళ్లే కీలక అనుసంధాన మార్గంగా ఉన్న మల్లంపేట్ జంక్షన్ వద్ద నెలకొన్న తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ సమస్యకు జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు సమర్థవంతమైన పరిష్కారం చూపించారు. ఈ ప్రాంతం రోజురోజుకు వాహనాల రాకపోకలు పెరగడంతో రద్దీ అధికమై, ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ ప్రవాహాన్ని క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మల్లంపేట్ జంక్షన్‌ను సిమెంట్ బ్లాకులతో మూసివేసి, కొంత దూరంలో యూ-టర్న్‌ను ఏర్పాటు చేశారు. ఈ మార్పుల అనంతరం వాహనాల కదలికలు సాఫీగా మారి, రద్దీ గణనీయంగా తగ్గినట్లు స్థానికులు, ప్రయాణికులు తెలిపారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో గతంలో ఏర్పడే నిలిచిపోయే పరిస్థితులు ప్రస్తుతం తగ్గాయని వారు పేర్కొన్నారు. అలాగే రాత్రి వేళల్లో వాహనదారులకు మార్గం స్పష్టంగా కనిపించేలా సిమెంట్ బ్లాకులపై రేడియం స్టిక్కర్లు అతికించారు. దీంతో అంధకార సమయంలో కూడా వాహనదారులు మార్గ మార్పులను సులభంగా గుర్తించి సురక్షితంగా ప్రయాణించగలుగుతున్నారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ట్రాఫిక్ అధికారులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ట్రాఫిక్ సమస్యలు ఎదురయ్యే ప్రాంతాల్లో అవసరమైన మార్పులు చేపడతామని వారు వెల్లడించారు. ప్రజల ప్రయాణ సౌలభ్యం, రహదారి భద్రతను లక్ష్యంగా చేసుకుని జీడిమెట్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ చర్యలు స్థానికంగా ప్రశంసలు అందుకుంటున్నాయి.

# శాపూర్‌నగర్ హెచ్ఎంటీ సొసైటీ పరిసరాల్లో రోడ్ల దుస్థితి!

## మురుగునీరు నిల్వతో స్థానికులకు తీవ్ర ఇబ్బందులు -- వెంటనే పరిష్కరించాలని డిమాండ్

కుత్బుల్లాపూర్, జూన్ 3(విజన్ ఆంధ్రా): శాపూర్‌నగర్ హెచ్ఎంటీ సొసైటీ కళ్యాణ మండపం పరిసర ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి తీవ్రంగా దయనీయంగా మారింది. గుంతలమయమైన రహదారులు, ఎక్కడికక్కడ నిలిచిపోయిన మురుగునీరు కారణంగా స్థానికులు, వాహనదారులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం పడితే పరిస్థితి మరింత అధ్వానంగా మారి, చిన్నపాటి చెరువులను తలపించేలా రోడ్లపై నీరు నిల్వ అవుతున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతంలో రాకపోకలు కష్టతరంగా మారడంతో పాటు, దుర్వాసన, ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలను స్థానికులు బీజేపీ నాయకుడు యుఎన్ఆర్ సురేష్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన స్వయంగా ప్రాంతాన్ని పరిశీలించి రోడ్ల దుస్థితి, మురుగునీటి సమస్యను ప్రత్యక్షంగా గమనించారు. సమస్య తీవ్రతను గుర్తించిన సురేష్ గౌడ్ సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి, తక్షణమే మరమ్మతులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల ఇబ్బందులు శాశ్వతంగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ప్రభుత్వ శాఖలు వెంటనే స్పందించి రోడ్ల మరమ్మతులు, మురుగునీటి ప్రవాహం సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.